**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం:**

**తేది: 24 జూలై, 2018,**

**విజయవాడ.**

**బలవంతపు భూసేకరణకు అవకాశం కల్పించే భూసేకరణ చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలి.**

రైతుల భూములను బలవంతంగా గుంజుకోవడానికి వీలుగా 2013 భూసేకరణ చట్టానికి సవరణలు తీసుకొస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. రైతులకు, భూమిపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు, వృత్తిదార్లకు నష్టపరిహారం పొందే దాన్ని నిరాకరించింది. ఇదంతా కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడడానికే రాష్ట్ర ప్రభుత్వం ఈ సవరణలు తీసుకొచ్చింది. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే ఈ సవరణలను సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

పార్లమెంటులో ఆమోదించిన 2013 భూసేకరణ చట్టానికి నవంబరు 20, 2014లో రాష్ట్ర ప్రభుత్వం రూల్స్ తయారు చేసింది. ప్రభుత్వం ఇప్పుడు (2017 నవంబరు 17) తీసుకొచ్చిన సవరణచట్టాన్ని 2014 జనవరి 1 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించడం రైతుల భూముల్ని బలవంతంగా గుంజుకోవడమే. నిరంతరం పారదర్శకత, రైతుల ప్రయోజనాల గురించి మాట్లాడే తెలుగుదేశం ప్రభుత్వం 2013 చట్టం రైతులకు కల్పించిన హక్కులను నిర్వీర్యం చేసింది. బిజెపి రైతుల భూములను గుంజుకోవడానికి చేసిన పనినే నేడు టిడిపి చేసింది. బహుళ పంటలు పండే భూములను భూసేకరణలో మినహాయించడం, రైతుల అంగీకారం తప్పనిసరిగా తీసుకోవడం వంటి కీలక అంశాలను ఈ సవరణల ద్వారా రైతులను దగా చేయడానికి అవకాశం కల్పించారు. స్థానిక సంస్థల హక్కులను సైతం కాలరాస్తూ పంచాయితీ/మున్సిపాలిటీల ఆమోదం కూడా అవసరం లేదంటూ సవరణలు తెచ్చి ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తినే దెబ్బతీసింది. నిర్వాసితుల హక్కుల్ని నిరంకుశంగా నేలరాస్తూ ఏకమొత్తంగా కొంత సొమ్ము ముట్టచెప్పి చేతులు దులుపుకోవాలని చూడడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలకు నిదర్శనం. 2013 భూసేకరణ చట్టాన్ని పూర్తిగా దెబ్బతీసే ఈ సవరణలను ఉపసంహరించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సవరణలకు నిరసనగా రైతులు, నిర్వాసితులు ఆందోళనలు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి